
స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

రైతుబజార్‌ను పరిశుభ్రంగా ఉంచాలి

హైదర్‌నగర్, మే 20(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు రైతు బజార్ వద్ద వ్యర్థపదార్థాలు వేయడం వల్ల కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ వ్యర్థాలు వేయకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచనలు చేశారు. అనంతరం గాంధీ పార్కును పరిశీలించి మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, ఎస్‌ఆర్‌పీ శ్రీనివాస్, ఎస్‌ఎఫ్‌ఐ ముక్కా శివ, రామకృష్ణ, గోపాల్, ప్రసాద్, శ్రీనివాస్, ప్రవీణ్, బీఎన్‌రెడ్డి, శేఖర్, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


పనులను పర్యవేక్షిస్తున్న కర్పొరేటర్ సబీహ బేగం

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

అల్లాపూర్, మే 20(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో కార్పొరేటర్ సబీహ బేగం మంగళవారం ఉదయం పర్యటించారు. అక్కడి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని రోడ్ల మీద మురుగు పారుతోందంటూ స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కడికి వచ్చిన కార్పొరేటర్ సబీహ బేగం సమస్య పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేటర్ సబీహ బేగం.. రాజీవ్‌గాంధీ నగర్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్య కారణంగా ఎంతో స్నేహంగా ఉంటున్న కాలనీవాసుల మధ్య అభిప్రాయభేదాల ఏర్పడవచ్చని, అందువల్ల ఇలాంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు.


ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న మాధవరం కాంతారావు

వీరహనుమాన్ హిందూ ఏక్తా యాత్రకు రావాలని ఈటలకు ఆహ్వానం

హైదర్‌నగర్, మే 20(ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 22న నిర్వహించే వీరహనుమాన్ హిందూ ఏక్తా యాత్రకు రావాలని ఎంపీ ఈటల రాజేందర్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు. బాలాజీనగర్ కాలనీలో కూకట్‌పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో యాత్ర జరుగుతుందని, ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ కూకట్‌పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాధవరం కాంతారావు ఆయనకు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, నాయకులు వినోద్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వినోద్, సోమశేఖర్ రెడ్డి, సత్యమూర్తి, రమేష్, భగవంత్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, మల్లేశ్, స్వచ్ఛభారత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వీరాంజనేయస్వామి ఆలయాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, మే 20(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లోని అతి పురాతనమైన, ఎంతో మహిమ కలిగిన వీరాంజనేయస్వామి ఆలయ దుస్థితిని చూస్తే బాధేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చెర్మన్, సీనియర్ నాయకుడు ఎలిజాల యాదగిరి, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆలయాన్ని సందర్శించి స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ దుర్భర స్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణారావు ఆలయ కమిటీ చెర్మన్, ఆలయ ఈవో ఆంజనేయులు, స్థానిక నాయకులతో కలిసి చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ఆ పార్టీ నేతలు ఆలయాన్ని పట్టించుకోక పోవడం సిగ్గుచేటన్నారు. ఆలయ ప్రహరీ కూలిపోతుంటే కమిటీ సభ్యులు ఏం చేస్తున్నారని నిలదీశారు. అనంతరం శాంతించిన ఎమ్మెల్యే ఆలయ అభివృద్ధికి, ప్రహరీ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని, సొంత నిధులతో అభివృద్ధి పనులు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మందడి సుధాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ఖాజా, బాబా, కవిత, సుజాత గౌడ్, భారతి, రేణుక, సులోచన తదితరులు పాల్గొన్నారు.


ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

నాలాలను విస్తరించండి.. ట్రాఫిక్‌ను నియంత్రించండి

హైదర్‌నగర్, మే 20(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌తో మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ సమావేశమయ్యారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నాలాల విస్తరణ, పూడికతీత పనులను వెంటనే చేపట్టి వరద ముంపు నుంచి ప్రజలను కాపాడాలని కోరారు. గత ఏడాది నాలాల విస్తరణ పనులు చేయని కారణంగా అల్లాపూర్, బాలానగర్ పరిసర ప్రాంతాల్లో వరద పోటెత్తి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని గుర్తు చేశారు. ఈ ఏడాది అలా కాకుండా ముందస్తుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కూకట్‌పల్లిలో ట్రాఫిక్‌రద్దీ అధికంగా ఉంటుందని అవసరమైన చోట రహదారుల విస్తరణ చేస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని వివరించారు. దీనికి జడ్‌సీ సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య ఉన్నారు.


జడ్సీ అపూర్వచౌహాన్‌కు సమస్యలు వివరిస్తున్న బండి రమేష్

టీడీపీ నాయకుడు శ్రీనివాస్ మృతి

హైదర్‌నగర్, మే 20(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు శాఖమూరి శ్రీనివాస్(52) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-5లో నివసించే శ్రీనివాస్ మృతదేహాన్ని ఆయన స్వగ్రామం కృష్ణాజిల్లా నందిగామ తాలుకా చెరుకుంపాడుకు తరలించిన కుటుంబ సభ్యులు అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ అనుబంధ విభాగం తెలుగుయువతలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించారు. మాజీ మంత్రి కోడెల శివప్రసాద్‌రావుకు ముఖ్య అనుచరుడిగా కొనసాగారు. శాఖమూరి శ్రీనివాసరావు మృతికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీడీపీ నాయకులు అట్లూరి దీపక్, పద్మచౌదరి, షేక్ సత్తార్ సంపతాపం తెలియజేశారు.


శ్రీనివాస్

నేడు డీజీపీ చేతుల మీదుగా సీఐ నర్సింహరాజుకు అవార్డు

బాలానగర్, మే 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉత్తమ పీఎస్‌గా(9వ స్థానంలో)గా పోలీస్‌స్టేషన్, ఉత్తమ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఎంపికైన బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు బుధవారం డీజీపీ డా. జితేందర్ చేతుల మీదుగా అవార్డును అందుకోకున్నారు. రాచకొండ, సైబరాబాద్, హైదరాబాద్ కమిషనరేట్ల పరిధిలో బాలానగర్ పోలీస్ స్టేషన్, హౌజ్ ఆఫీసర్ నర్సింహరాజు ఎంపిక కావడంపై సీఐకి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

స్నేహపూరిత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

బాలానగర్, మే 20 (ఆంధ్రజ్యోతి): స్నేహపూరిత వాతావరణంలో, శాంతి భద్రతలకు భంగం కలుగకుండా హిందూ ముస్లింలు పండుగలు జరుపుకోవాలని బాలానగర్ ఏసీపీ పింగళి నరేశ్‌రెడ్డి ప్రజలకు సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా బాలానగర్ సీఐ టి. నర్సింహరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ మీటింగ్‌లో ఏసీపీ పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరాల నియంత్రణ కోసం బస్తీలు, కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీఐ నర్సింహరాజు, ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


పీస్ కమిటీ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఏసీపీ పింగళి నరేశ్‌రెడ్డి

నేడు శంషిగూడలో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం

హైదర్‌నగర్, మే 20(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం వాస్తుపూజ, లక్షణోద్ధరణ, బొడ్రాయి గ్రామ ఊరేగింపు, నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. బుధవారం ఉదయం బొడ్రాయి ప్రతిష్ఠ, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం నిర్వహించనున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం 6.30 గంటలకు శివపార్వతుల దివ్య కల్యాణ మహోత్సవం, అనంతరం ఊరేగింపుతో ఉత్సవాలు ముగియనున్నాయి.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

కూకట్‌పల్లి, మే 20 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్ ఆక్రమణలపై అధికారులు దృష్టిసారించారు. మంగళవారం మూసాపేట ప్రధాన కూడలి నుంచి ఆంజనేయనగర్ వరకు ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలను పూర్తిగా తొలగించారు. ప్రతిరోజూ ఈ మార్గంలో వేలాది మంది వాహనాల్లో ప్రయాణం చేస్తుంటారు. హైటెక్‌సిటీకి వెళ్లాలంటే ఇదే ప్రధాన మార్గం కావడంతో మూసాపేట నుంచి మున్సిపల్ కార్యాలయం వెళ్లే మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. రోడ్డు విస్తరణ ప్రక్రియను అధికారులు పట్టించుకోకపోవడంతో ట్రాఫిక్ చిక్కులు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో మూసాపేట టౌన్‌ప్లానింగ్ అధికారి కరుణాకర్ ఆధ్వర్యంలో ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించారు.


ఆక్రమణలను తొలగిస్తున్న సిబ్బంది


స్థానికులతో కలిసి అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

సమాచారం ఇవ్వకుండా దుకాణాలు తొలగిస్తారా?

● అధికారులను ప్రశ్నించిన కార్పొరేటర్

కూకట్‌పల్లి, మే 20(ఆంధ్రజ్యోతి): ముందస్తు సమాచారం ఇవ్వకుండా వీధి వ్యాపారుల దుకాణాలు ఎలా తొలగిస్తారని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ మున్సిపల్ అధికారులపై మండిపడ్డారు. మంగళవారం ఇందిరాగాంధీ బొమ్మ సమీపంలో మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు రోడ్డుకు ఆనుకుని ఉన్న దుకాణాలను తొలగించారు. సమాచారం అందుకున్న కార్పొరేటర్ అక్కడకు చేరుకుని అధికారులతో మాట్లాడారు. ముందస్తు సమాచారం ఇచ్చినట్లయితే చిరువ్యాపారులకు ఆస్తినష్టం కలగకుండా ఉండేదన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులకు ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించుకోవాలని అధికారులకు సూచించారు. నాడు కేంద్రమంత్రిగా ఉన్న బండారు దత్తాత్రేయ అన్ని అనుమతులతో ఇక్కడ దుకాణాలను పెట్టించారని, ఇప్పుడు కూల్చడం దుర్మార్గమని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లేశ్‌గౌడ్, యాదగిరి, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ఏసీపీగా రవికిరణ్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

కూకట్‌పల్లి, మే 20 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఏసీపీగా రవికిరణ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణలో డీఎస్పీల బదిలీల్లో భాగంగా నల్గొండ జిల్లా ఎస్‌బీ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న రవికిరణ్‌రెడ్డి కూకట్‌పల్లి ఏసీపీగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.


రవికిరణ్‌రెడ్డి, ఏసీపీ

బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీగా గిరిప్రసాద్

బాలానగర్, మే 20(ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు ఖాళీగా ఉన్న బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ పోస్టును భర్తీ చేశారు. గత 5 నెలలుగా బాలానగర్‌కు ట్రాఫిక్ ఏసీపీ లేకపోవడంతో మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ బాధ్యతలు నిర్వహించారు. సోమవారం డీజీపీ డా. జితేందర్ విడుదల చేసిన ఏసీపీల బదిలీలలో భాగంగా ఇంటలిజెన్స్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎస్.గిరిప్రసాద్ బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీగా రానున్నారు.



ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న మాధవరం కాంతారావు తదితరులు

వీరహనుమాన్ హిందూ ఏక్తా యాత్రకు రావాలని ఈటలకు ఆహ్వానం

హైదర్‌నగర్, మే 20(ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 22న నిర్వహించే వీరహనుమాన్ హిందూ ఏక్తా యాత్రకు రావాలని ఎంపీ ఈటల రాజేందర్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు. బాలాజీనగర్ కాలనీలో కూకట్‌పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో యాత్ర జరుగుతుందని, ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ కూకట్‌పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాధవరం కాంతారావు ఆయనకు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, నాయకులు వినోద్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వినోద్, సోమశేఖర్‌రెడ్డి, సత్యమూర్తి, రమేష్, భగవంత్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, మల్లేశ్, స్వచ్ఛభారత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు శ్రీనివాస్ మృతి



శ్రీనివాస్ (ఫైల్)

హైదర్‌నగర్, మే 20(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు శాఖమూరి శ్రీనివాస్(52) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-5లో నివసించే శ్రీనివాస్ మృతదేహాన్ని ఆయన స్వగ్రామం కృష్ణాజిల్లా నందిగామ తాలుకా చెరుకుంపాడుకు తరలించిన కుటుంబ సభ్యులు అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ అనుబంధ విభాగం తెలుగుయువతలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించారు. మాజీ మంత్రి కోడెల శివప్రసాద్‌రావుకు ముఖ్య అనుచరుడిగా కొనసాగారు. శాఖమూరి శ్రీనివాసరావు మృతికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీడీపీ నాయకులు అట్లూరి దీపక్, పద్మచౌదరి, షేక్ సత్తార్ సంతాపం తెలియజేశారు.

గురుకుల విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

రాయదుర్గం, మే 20(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదివి ఉపాధి లేని వారు ఇన్ఫోసిస్ సౌజన్యంతో నిర్వహించే వృత్తి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని గౌలిదొడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కల్పన పేర్కొన్నారు. 19-25 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థులకు రాష్ట్ర సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు ఘన్‌పూర్‌లోని కళాశాలలో మూడు రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

స్నేహితుడి పుట్టినరోజు వేడుకలకు వెళ్లి యువకుడి మృతి

మియాపూర్, మే 20(ఆంధ్రజ్యోతి): స్నేహితుడి పుట్టినరోజు వేడుకల కోసం వెళ్తుండగా ద్విచక్రవాహనం అదుపుతప్పి ఒకరు మృతి చెందిగా, మరొకరికి గాయాలైన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి శాతవాహన నగర్ కాలనీకి చెందిన గోపిప్రవీణ్(21) సీఎంఆర్ కాళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. స్నేహితుడు హర్ష పుట్టిన రోజు వేడుకల కోసం అతడు సోమవారం రాత్రి 11గంటలకు ఇంటి నుంచి వెళ్లాడు. అతడి స్నేహితుడు శాముల్ వాహనం నడుపుతుండగా గోపిప్రవీణ్ వెనుక కూర్చున్నాడు. మదీనాగూడ జాతీయ రహదారిపై బావర్చి వద్దకు రాగానే వాహనం అదుపుతప్పి కిందపడిపోయారు. దీంతో గోపిప్రవీణ్, శాముల్‌కు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి దగ్గరలోని ఆస్పత్రికి తరలించగా గోపిప్రవీణ్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రవీణ్ తల్లి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలకు కుట్టు మెషీన్ల పంపిణీ

మియాపూర్, మే 20(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం ద్వారా 200మంది మహిళలకు కుట్టు మెషీన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పలువురు మహిళలకు కుట్టు మెషీన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు మంజులరాఘునాథ్‌రెడ్డి, రాగం నాగేందర్‌యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, మైనారిటీ వెల్ఫేర్ అధికారి నవీన్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఎల్లమ్మ ఆలయంలో పూజలు

గచ్చిబౌలి, మే 20(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుకా ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

సమాజం పట్ల అవగాహన ఉండాలి

ప్రతి ఒక్కరికీ సమాజం పట్ల అవగాహన ఉండాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడాకాలనీకి చెందిన డాక్టర్ గంగవరపు శ్రీనివాసరావు మనవడు రిషన్ జన్మదినం సందర్భంగా ఆక్సిజన్ పార్కుకు ఆటపరికరాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్నారుల్లో సమాజం పట్ల అవగాహన కల్పిస్తే, వారు పెద్దయ్యాక బాధ్యతగా ఉంటారన్నారు. పుట్టిన రోజునాడు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తే మంచిదన్నారు.



మహిళలకు కుట్టు మెషీన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు

ఘనంగా రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

చందానగర్, మే 20(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డికాలనీ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అమ్మవారికి పూజలు చేశారు.

నేడు శంషిగూడలో బొడ్రాయి ప్రతిష్ఠ

హైదర్‌నగర్, మే 20(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం వాస్తుపూజ, లక్షణోద్ధరణ, బొడ్రాయి గ్రామ ఊరేగింపు, నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. బుధవారం ఉదయం బొడ్రాయి ప్రతిష్ఠ , మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం నిర్వహించనున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం 6.30 గంటలకు శివపార్వతుల దివ్య కల్యాణ మహోత్సవం, అనంతరం ఊరేగింపుతో ఉత్సవాలు ముగియనున్నాయి.

మురుగు సమస్యను పరిష్కరించండి

గచ్చిబౌలి, మే 20(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని సురభి కాలనీలో నిత్యం మురుగునీరు పారుతుందని, సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఉపకమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. కాలనీలో సంవత్సరం పొడవునా మురుగునీరు ప్రవహిస్తుందని, తమ ఇబ్బందులను ఎవరూ పట్టించుకోవడం లేదని వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన ఉపకమిషనర్ ప్రశాంతి త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

రాయదుర్గం, మే 20(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వైజాగ్‌కు చెందిన ప్రణీత్(24) గచ్చిబౌలి రాజీవ్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. ప్రణీత్ బెంగళూరులో డ్రగ్స్ కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తుంటాడు. ఈ క్రమంలో బెంగళూరులో నాలుగు గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ కొనుగోలు చేసి సోమవారం హైదరాబాద్‌కు వచ్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా సమాచారం అందుకున్న న్యాబ్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు.

నేటి నుంచి ట్రిపుల్ ఐటీలో వార్షిక ప్రిన్సిపాల్స్ సదస్సు

రాయదుర్గం, మే 20(ఆంధ్రజ్యోతి): నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ ప్రాంతం వార్షిక ప్రిన్సిపాల్స్ సదస్సు మే 21 నుంచి 23వ తేదీ వరకు గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి నవోదయ విద్యాలయ సమితి ప్రధాన కార్యాలయం నోయిడాకు చెందిన కమిషనర్ రాజేష్ లాఖాణి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. అదేవిధంగా నవోదయకు సంబంధించిన అధికారులు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్ నుంచి 77మంది ప్రిన్సిపాల్స్ ఈ సదస్సులో పాల్గొంటారని చెప్పారు.

వెలగని వీధి దీపాలతో ఇబ్బందులు

చందానగర్, మే 20(ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో విద్యుత్ దీపాలు వెలగడంలేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హుడాకాలనీ, గంగారం, సుభాష్‌నగర్, శాంతినగర్, రాజీవ్‌నగర్, ఇందిరనగర్‌లతో పాటు మరికొన్ని కాలనీల్లో విధి దీపాలు వెలగడంలేదు. పనులు ముగించుకుని రాత్రి సమయాల్లో ఇంటికి వచ్చేవారు అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో మరింత ఇబ్బందుల పడే అవకాశం ఉందని.. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు రాజీవ్ గాంధీ వర్ధంతి

గచ్చిబౌలి, మే 20(ఆంధ్రజ్యోతి): నేడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు హుడాకాలనీ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

మురుగు నీటిలో ఇంకెన్నాళ్లు?



మురుగు నీటిలో నిల్చొని నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

చందానగర్, మే 20(ఆంధ్రజ్యోతి): తామూ మనుషులమేనని, మురుగు ఏరులై పారుతున్నా అధికారులు పట్టించుకోరా అని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు, ప్రజాపతినిధులకు ఫిర్యాదు చేస్తే తాత్కాలికంగా మరమ్మతులు చేసి వెళ్తారని, ఆ తర్వాత పరిస్థితి మామూలేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కాలనీవాసులు మంగళవారం మురుగునీటిలో నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. గత నాలుగేళ్లుగా మురుగు సమస్యతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. రాజీవ్‌గృహకల్ప ఎగువ ప్రాంతం నుంచి మురుగునీటికి అడుగునర్ర పైప్‌లైన్ సురభి కాలనీ వరకు ఉంది. సురభి కాలనీలో అడుగు మేర పైప్‌లైన్ ఉండటం, అవుట్‌లెట్ సరిగా లేకపోవడంతో మ్యాన్‌హోళ్ల నుంచి నిత్యం మురుగు పొంగి కాలనీలోని రోడ్లపై పారుతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

క్రాంతినగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నిజాంపేట్, మే 20 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రాంతినగర్‌లో రూ. 54 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. తమ కాలనీలో సీసీ రోడ్డు అధ్వానంగా తయారైందని క్రాంతినగర్‌వాసులు గతనెలలో హన్మంత్‌రెడ్డిని కలిసి వివరించగా, ఆయన జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి స్పెషల్ ఫండ్ ద్వారా సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 54 లక్షలు మంజూరు చేయించారు. పనులను ప్రారంభించిన అనంతరం కాలనీ వాసులు హన్మంత్‌రెడ్డిని శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణారెడ్డి, ఎన్ఎంసీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, బాల్‌రెడ్డి,రాజిరెడ్డి, నవీన్‌కుమార్, జీవిరెడ్డి, బుగ్గరెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో సమస్యలు పరిష్కరించండి

● మున్సిపల్ కమిషనర్‌కు కాలనీవాసుల వినతి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

దుండిగల్, మే 20 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట గ్రామ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్‌ను మంగళవారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఇచ్చిన లేఖను తమ వినతి పత్రంతో పాటు కమిషనర్‌కు అందజేశారు. కాగా, తాను కాలనీలోని సమస్యలను నేరుగా పరిశీలించి, పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని కమిషనర్ హామీ ఇచ్చారని ఇందిరమ్మ కాలనీవాసులు తెలిపారు.

రోడ్లపై వాహనాల పార్కింగ్‌తో అవస్థలు



కుత్బుల్లాపూర్, మే 20 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారుల్లో వాహనాల పార్కింగ్‌కు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. సెట్ బ్యాక్ లేకుండా భవనాలు నిర్మించడం, వాటిలో వ్యాపార సంస్థలను నెలకొల్పడం పరిపాటిగా మారింది. పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో ఈ షాపులకు వచ్చే కొనుగోలుదారులు రోడ్లపైనే తమ వాహనాలను నిలిపాల్సి వస్తోంది. దీంతో ఆయా ప్రాంతాల్లో రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ప్రధానంగా ఐడీపీఎల్ చౌరస్తాలోని సితార రెస్టారెంట్, గణేష్‌నగర్, చంద్రానగర్, సుదర్శన్‌రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లోని వ్యాపార సముదాయాలకు పార్కింగ్ సౌకర్యం లేదు. ట్రాఫిక్ పోలీసు అధికారులు ఆయా ప్రాంతాల్లో

జల్సాల కోసం ఇళ్లలో చోరీలు

● ఇద్దరు కరుడు గట్టిన పాతనేరస్తుల అరెస్ట్

● రూ.15 లక్షల సొత్తు స్వాధీనం



నిందితులను మీడియాకు చూపిస్తున్న పోలీసులు

దుండిగల్,మే 20 (ఆంధ్రజ్యోతి): ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు కరుడుగట్టిన పాతనేరస్తులను దుండిగల్ పోలీస్‌లు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి వద్ద నుంచి రూ.15 లక్షల విలువైన 14 తులాల బంగారు నగలు, కిలో వెండి, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ ఏసీపీ సీహెచ్ శంకర్‌రెడ్డి,దుండిగల్. సూరారం సీఐలు సతీష్, భరత్‌కుమార్, డీఐ నాయుడుతో కలిసి మంగళవారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం కాలనీ, దయానంద్‌నగర్‌కు చెందిన దేరంగుల హరిబాబు అలియాస్ నాని (20), సూరారంకాలనీ, సాయిబాబానగర్, పాండుబస్తీకి చెందిన తస్నీరు సూర్య అలియాస్ సూరి (20) పాత నేరస్తులు. గతంలో 9 పోలీసుస్టేషన్ల పరిధిలో వీరిపై కేసులు నమోదయ్యాయి. హత్యలు, అత్యాచారాలు తదితర కేసుల్లో నిందితులుగా ఉన్నారు. జైలు జీవితం గడిపినా వీరిలో మార్పు రాలేదు. జల్సాల కోసం అడ్డదారిలో డబ్బులు సంపాదించేందుకు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇలా ఉండగా, ఈనెల 20వ తేదీ ఉదయం 8 గంటలకు పాండుబస్తీలో అనుమానాస్పదంగా తిరుగుతున్న హరిబాబు, సూర్యలను దుండిగల్, సూరారం, సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు అంగీకరించచారు. నిందితుల నుంచి రూ. 15 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరినీ మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

కార్మిక వ్యతిరేక కోడ్‌లను రద్దు చేయాలి

● ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

జీడిమెట్ల, మే20 (ఆంధ్రజ్యోతి):కేంద్ర ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక కోడ్‌లను రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్ డిమాండ్ చేశారు. మంగళవారం జీడిమెట్ల పారిశ్రామికవాడలోని రైతుబజార్ నుంచి ఉషోదయ టవర్స్ వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఎండీ యూసుఫ్‌తో పాటు ఏఐటీయూసీ మండల ఉపాధ్యక్షుడు ఉమామహేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకంగా, యాజమాన్యాలకు అనుకూలంగా ఉండేలా వాటి స్థానంలో నాలుగు లేబర్‌కోడ్‌లను తెచ్చిందన్నారు. వీటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వామి, వి.శ్రీనివాస్, హరినాథ్‌రావు, నరసింహారెడ్డి, జార్జి, అశోక్, కీలుకాని లక్ష్మణ్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

షాపూర్‌నగర్‌లో..

షాపూర్‌నగర్: కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ మంగళవారం షాపూర్‌నగర్‌లో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, బీఆర్‌టీయూ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్, ఐఎఫ్‌టీయూసీ తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌ల అమలును రద్దు చేయాలన్నారు.

డ్రైనేజీ లీకేజీకి అడ్డుకట్ట వేయండి



మ్యాన్‌హోల్ నుంచి లీక్ అవుతున్న మురుగు

పేట్‌బషీరాబాద్, మే 20 (ఆంధ్రజ్యోతి): రహదారిపై మురుగు నీరు పారుతుండటంతో జనం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్ పారిశ్రామికవాడలోని ఐలా కార్యాలయం ముందే మ్యాన్‌హోల్ నుంచి మురుగు పొంగి రహదారిపై పారుతుండటంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. అధికారులు స్పందించి మ్యాన్‌హోల్ నుంచి మురుగు లీక్ కాకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

ఓల్డ్ కాకతీయ హిల్స్‌లో మురుగు కష్టాలు



రోడ్డుపై ఏరులా పారుతున్న మురుగు

నిజాంపేట్, మే 20 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్ ఓల్డ్ కాకతీయ హిల్స్ రోడ్డులోని ఓ డయాగ్నిక్ సెంటర్ వద్ద నిత్యం డ్రైనేజీ పొంగి పొర్లుతూ రోడ్డుపై ఏరులా పారుతోంది. ఈ విషయం అధికారులకు తెలిసి కూడా తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు ఓల్డ్ కాకతీయ హిల్స్‌లో డ్రైనేజీ లీకేజీ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



శ్రీకృష్ణ భగవాన్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

భగవద్గీత మానవుని జీవన విధానానికి మార్గదర్శి

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

జీడిమెట్ల,మే20(ఆంధ్రజ్యోతి): భగవద్గీత పఠనం వల్ల మనసులోని చెడు తొలగిపోయి సన్మార్గం వైపు జీవనం సాగుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ పైప్‌లైన్ రోడ్డులో శ్రీకృష్ణ ప్రణామి సేవాసమితి ఆధ్వర్యంలో డాక్టర్ సదానంద్ మహారాజ్ పర్యవేక్షణలో నూతనంగా నిర్మించనున్న శ్రీకృష్ణ భగవాన్ ఆలయానికి ఎమ్మెల్యే మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ, ధర్మాన్ని కాపాడితే అది నిన్ను కాపాడుతుందని ప్రపంచానికి చాటిన దైవం శ్రీకృష్ణుడని, భగవద్గీత అనేది ఇక ఇతిహాసం మాత్రమే కాదని మానవుని జీవన విధానానికి మార్గదర్శి అని అన్నారు. కార్యక్రమంలో వేణుయాదవ్, శ్రీకాంత్, సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, ఆలయ కమిటీ చైర్మన్ సరేష్ మిట్టల్, ఉపాధ్యక్షుడు రాంనారాయణ, ప్రధాన కార్యదర్శి గణేష్ అగర్వాల్,ప్రదీప్, చేతన్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



కల్వర్టును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి

ఒకే కల్వర్టుకు ఎమ్మెల్యే, కార్పొరేటర్ వేర్వేరుగా ప్రారంభోత్సవం!

పేట్‌బషీరాబాద్, మే 20 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని వెంకన్న హిల్స్-2 కాలనీలో రూ.85 లక్షలతో నూతనంగా నిర్మించిన కల్వర్టును ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ కల్వర్టు ఎన్నో బస్తీలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రజల రక్షణ, సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తూ తాను పనులు చేస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యే వెళ్లిన తర్వాత ఇదే కల్వర్టును బీజేపీ కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి తమ అనుచరులతో కలిసి వచ్చి ప్రారంభించారు. వేర్వేరుగా నిర్వహించిన ఈ ప్రారంభోత్సవాల్లో ఇరు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, మే 20 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఫ్లైఓవర్ పనులు జరుగుతున్న ప్రదేశానికి సమీపంలో 35 నుంచి 40 ఏళ్ల వయస్సు గల ఓ వ్యక్తి గాయాలతో మృతి చెంది ఉండగా, స్థానికులు గమనించి పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతుడి వివరాల కోసం స్థానికులను ఆరా తీసినా ఫలితం లేకుండాపోయింది. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడం అతను చనిపోయినట్టు పోలీసులు భావిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తి మృతిగా కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.